విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 29, నవంబరు 2023 4 పేజీలు

జాతీయస్థాయి పోటీలకు కరేడు విద్యార్థిని

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కుమారి నిరీష జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు తెలియజేశారు. ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు చిత్తూరు జిల్లా చౌడేపల్లిలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కుమారి నిరీష, వాయిల రోహిణి, పదో తరగతి చదువుతున్న పిన్ని మానసలు జిల్లా జట్టు మూడో స్థానం తో కాంస్య పతకం సాధించుటలో ముఖ్య పాత్ర పోషించారు. వీరిలో కుమారి నిరీష జట్టుకు కెప్టెన్‌గా వ్యవ హరించి జట్టు విజయంలో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈమె 2024 జనవరి 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. ఒకే పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకాలు సాధించారన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి. శ్రీనివాసులు ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యుత్ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకుశ్రీకారం

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలతో విద్యుత్ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం గొలగమూడి సమీపంలోని రూ. 48.07 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. గొలగమూడి విద్యుత్ ఉపకేంద్రం నుంచి ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ట్రాన్స్ కో, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 4020 కోట్లతో నిర్మాణాలకు పూర్తి చేసుకున్న 12 నూతన సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, రూ.2478 కోట్లతో 16 కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటుకు శంకుస్థాపనలు మొత్తం సుమారు 6,500 కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం విద్యుత్ రంగంలో ఒక మైలురాయిగా పేర్కొన్నారు. రైతులకు 9 గంటలు పగటిపూట విద్యుత్ అందించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి సబ్ స్టేషన్ల నిర్మాణం, ట్రాన్స్మిషన్ల విస్తరణ చేపట్టినట్లు చెప్పారు. గొలగమూడి, నెల్లూరు రూరల్, సిటీ పరిసర ప్రాంతాల్లోని సుమారు

2లో

కరువు ప్రాంత రైతులను ఆదుకోవాలి :సిపిఐ జిల్లా కార్యదర్శి దామా వెంకయ్య

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రాంతం రైతులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి దామా వెంకయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 470 మండలాలలో ఈ సంవత్సరం తక్కువ వర్షపాతం నమోదై తీవ్రర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నట్లు కనిపిస్తున్నాయన్నారు. ఆ రాష్ట్రంలో ఈనెల 21వ తేదీ వరకు 32.8శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. జూన్ నుండి సెప్టెంబర్ వరకు 15.2 శాతం కాగా,ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఆధిక ఉష్ణోగ్రతలు వల్ల తక్కువ వర్షపాతం నమోదైందన్నారు.అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు 74.3శాతం తక్కువగా వర్షం కురిసింది. సుమారు 450 మండలాల్లో డ్రైస్పల్స్ ఏర్పడ్డాయి. ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన తుంగభద్ర ,శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ,వెలుగోడు, సోమశిల, కండలేరులో గత సంవత్సరం నవంబర్ 22 నాటికి 743.10 టిఎంసిలు నీటి నిల్వలు ఉంటే ప్రస్తుతం కేవలం 298. 64 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని వివరించారు. వర్షాభావం వల్ల భూగర్భ జలాలు సైతం తగ్గిపోయి. రాయలసీమ జిల్లాలో 2.75 మీటర్లు, కోస్తా ఆంధ్ర జిల్లాల్లో 1.49 మీటర్లు, రాష్ట్రవ్యాప్తంగా 1.88 మీటర్లు సాధారణం కన్నా జలమట్టం తగ్గిందని తెలిపారు. దీని ప్రభావంతో ఖరీఫ్ పంటలు సాధారణ విస్తీర్ణం 34.39 లక్షల హెక్టార్లు కాగా, సాగయింది 24.98 లక్షల హెక్టార్లు మాత్రమే. సుమారు 10 లక్షల హెక్టార్లలో సాగు జరగకగా బీళ్ళుగా ఉన్నాయి. రబీ సీజన్‌లో సైతం వర్షాభావ పరిస్థితి కొనసాగు తూనే ఉంది. 21 జిల్లాలలో కేవలం 25శాతం భూముల్లో మాత్రమే రైతంగం పంటలు వేశారు.ఈ పరిస్థితులలో మన జిల్లాలో ఖరీఫ్ లో వేసిన ఆహార,ఉద్యాన, వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎన్నడూ లేని విధంగా కృష్ణా డెల్టాలో సైతం నీరు అందక పంటలు దెబ్బతిన్నాయి. దీనివల్ల పూర్తి స్థాయిలో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది. పశుగ్రాసానికి తీవ్ర కొరత ఏర్పడుతుంది. త్రాగునీటి ఎద్దడి ముంచుకు వస్తోంది. రాయలసీమ జిల్లాలో కరువు పరిస్థితులు వల్ల పెద్ద ఎత్తున వలసల ప్రారంభమైనాయి. వర్షాభావం తీవ్రర పరిస్థితుల్లో పంటలు దెబ్బతిన్నాయి. మండలాలన్నింటిని కరువు మండ లాలుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాభావంతో దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు రూ.50 వేలు,వాణిజ్య పంటలకు రూ. 75వేలు, ఉద్యాన పంటలకు ఒక లక్ష రూపాయలు నష్టపరిహారం రైతులకు, కౌలురైతులకు అందించాలి ఖరీఫ్ లో తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలి. వలసలు అరికట్టేందుకు గ్రామీణ ఉపాధి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించాలి. మంచినీటి కొరత ఉన్న గ్రామాల్లో రక్షిత మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. పశువులకు పశుగ్రాసం,దాణా, ఉచితంగా సరఫరా చేయాలి. పంటల బీమా, వాతావరణ బీమా పథకాలను వర్తింప చేసి నష్టపోయిన రైతాంగానికి పూర్తి నష్టపరిహారం చెల్లిం చాలి. గ్రామీణ పేదలందరికీ కరువు పింఛన్లు, ఆరు నెలల పాటు

2లో

ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి : -జెడ్పిచైర్పర్సన్ఆనంఅరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తున్న వివిధ రకాలసంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులుకృషిచేయాలని జెడ్పిచైర్పర్సన్ఆనంఅరుణమ్మ కోరారు. మంగళవారం జడ్.పి. సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పీవైస్ చైర్ పర్సన్ చిగురుపాటి ప్రసన్న అధ్యక్షతన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, వ్యవసాయ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వివిధ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ స్థాయీ సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, చైర్ పర్సన్ కి, స్థాయి సంఘాల సభ్యులైన జడ్.పి.టి.సి సభ్యులకు తెలియచేయడం జరిగింది. వివిధ స్థాయి సంఘాల్లోని సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లు అద్భుతంగా ఉన్నాయని, అయితే గ్రామాల నుండి సమీప పట్టణాలకు, మండల కేంద్రాలకు అనుసంధానమైన రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని యుద్ధ ప్రాతిపదికన వెంటనే మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఉందని సభ్యులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. తొలుత జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ, 334 సచివాలయ భవనాలను, 238 ఆర్ బి కే లను, 142 ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నాబార్డు నిధులతో 32 అంగన్వాడి భవనాలను పూర్తి చేసామన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకుగాను 185 కోట్లతో 222 పనులు గుర్తించి 38 ప్యాకేజీలుగా మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్నాయన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపట్టిన పనులను వివరిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు 2 లక్షల 16 వేల కుటుంబాల్లోని 4 లక్షల 11వేల కూలీలకు పని కల్పించామని, ఇందుకుగాను 429 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. పరిశ్రమల శాఖ ప్రగతిని వివరిస్తూ జిల్లాలో భారీ, మెగా పరిశ్రమలు 37,625 కోట్ల రూపాయల పెట్టుబడితో 13833 మందికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు, సింగిల్ డెస్క్ విధానంలో ఇప్పటివరకు 1115 దరఖాస్తులు రాగా, 1080 అనుమతులు మంజూరు చేశామన్నారు. స్థాయి సంఘ సమావేశాల్లో సంబంధిత శాఖల అధికారులు జడ్.పి. చైర్ పర్సన్ కు , సంబంధిత కమీటీల జడ్.పి.టి.సి సభ్యులకు వివరించారు. ఈ సంధర్భంగా జడ్.పి. చైర్ పర్సన్ అరుణమ్మ

2లో

వర్షపాతాన్ని ఎలా కొలుస్తారు.?



విశాలాంధ్ర- మనుబోలు: వర్షపాతాన్ని తెలుసు కోవడం చాలా ప్రాముఖ్యం. వర్షం ప్రతి సంవత్సరం ఎంత కురుస్తుంది దాన్ని నమోదు చేయడం చాలా అవసరం. జిల్లాలో అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లో వర్షపాతాన్ని కొలుస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగం పని చేస్తుంది. రెవెన్యూ కార్యాలయం పరిస రాల్లో రైన్ గేజ్ పరికరాన్ని అమరుస్తారు. వర్షాకాలం ప్రతిరోజు ఉదయం 8 గంటలకు రైన్ గేజ్ లో వర్షపు నీటిని.తీసి జార్ తో కొలిచి ఎన్నిమిల్లి మీటర్లు, ఎన్ని సెంటీమీటర్లు వర్షపాతం నమోదయిందోనని రికా ర్డులో ఎంట్రీ చేస్తారు. ఇందుకోసం ప్రతి రెవెన్యూ కార్యాలయంలో వర్షపాత నమోదు చార్టును గోడ పైన తగిలిస్తూ ఎప్పటికప్పుడు రాసి పెడతారు.రెవెన్యూ కార్యాలయంలో ఇందు కోసం ఏఎస్ఓ వర్షపాతం. నమోదు చేసి కలెక్టర్ కార్యాలయానికి సమాచారం ఇవ్వవలసి ఉంటుంది.ప్లాస్టిక్ జారులోమిల్లీమీటర్లు కొలత మార్కింగ్ ఉంటుంది.పది మిల్లీమీటర్లు ఒక సెంటీమీటర్‌గా కొలుస్తారు.జూన్‌లో 49.0,(49.0) జులైలో 70.0 (77.6).ఆగస్టు లో 71.0. (16.0) సప్టెంబర్ 104.0 (112.8) అక్టోబర్ ట208ఊ (15.2)నవంబర్ ట314.0ఊ(264.0) ఏటా ఆయా నెలలో ఉన్న విధంగా వర్షపాతం కురియాల్సి ఉం డగా ఇప్పటికీ పక్కన బ్రాకెట్లో ఉన్న విధంగావర్షపాతం కురిసింది. ఇప్పటికి మనుబోలు మండలంలో30.7 సెంటిమీటర్లవర్షపాతం కురిసింది. సంవత్సరానికి. 52.2 సెంటీమీటర్లు సగటు వర్షం పాతం కురియాలసి ఉంది.ఈ ఏడాది 40 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు రైన్ గేజ్ గణాంకాలు చెబుతున్నాయి. ఏటా కురిసే వర్షపాతం బట్టి వ్యవసాయం. చేయడానికి ప్రభుత్వం సలహాలు సూచనలు ఇస్తుంది. వర్షపాతం గణా%శీ%కాలను బట్టే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఉంటాయి. వర్షపాతాన్ని బట్టి పంటలు వేయలా వద్దా. ఎలాంటి పంటలు వేయాలని వ్యవసాయ అధికారులు చెబుతారు. ఏడాది లోటు వర్షపాతం వల్ల తెలుగు గంగ సోమశిల జలాశయాల్లో ఆసి%శీ%చ్చినంత నీరు చేరలేదు. నవంబర్ నెలలో రెండు రోజులు ఉండడం. డిసెంబర్ నెల వరకు వర్షాలు కురిస్తే లోటు వర్షపాతం నుండిఉపశమనం కలుగుతుంది.అలాగే బండేపల్లి ఆయకట్టు క్రింద రబీ సాగు సాగునీటి కష్టాలు తీరుతాయనిరైతులు చెబుతున్నారు.

విప్లవాత్మక సంస్కరణలకుశ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష మందికి సమర్ధవంతంగా విద్యుత్ అందించేందుకు గొలగమూడి వద్ద 132/33 కెవి విద్యుత్ సబ్స్టేషన్, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాల ప్రజలకునిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు కొరుటూరు వద్ద 132/33 సబ్స్టేషన్ నూతనంగా నిర్మించినట్లు చెప్పారు. ఈ సబ్ స్టేషన్ల ఏర్పాటువల్ల భవిష్యత్తులో వ్యవసాయ పరిశ్రమలు, గృహఅవసరాలకు ఎటువంట ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించవచ్చున్నారు. ముఖ్యమంత్రి ఆలోచన రైతులకు కొత్త విద్యుత్ కనెక్షన్లు,ఆక్వారైతులకు 1.50 పైసలకే సబ్సిడీపైవిద్యుత్ అందించిన ఘనతముఖ్యమంత్రికేదక్కిందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మనుబోలు 400 కె.వి సబ్ స్టేషన్ నుండి గొలగమూడి 132/33 కేవీ సబ్ స్టేషన్ వరకు విద్యుత్ సరఫరా లైను అనుసంధానించడం వల్ల సుమారు లక్ష మందికి ప్రయోజనం కలుగుతుందని, మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి కృషి వల్లనే ఇది సాధ్యమైందన్నారు. రైతులు, ప్రజలు, పరిశ్రమల అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు వంటి విప్లమాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఈ నూతన సబ్ స్టేషన్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. తొలుత విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం శిలాఫలకాన్నిఆవిష్కరించిప్రారంభోత్సవంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో, ఎస్పీడీసీఎల్ ఎస్ఈలు కె శ్రీనివాస్,విజయన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుచిన్నప్ప శేఖర్, రవికుమార్, జయకృష్ణారెడ్డి, ఎఇ మహేంద్ర రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

కరువు ప్రాంత రైతులను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)అన్ని రకాల నిత్యవసర వస్తువులు అందించాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో రైతు నాయకులు ఆనంద్ బసిరెడ్డి మాలకొండయ్య వెంకటరామిరెడ్డి కార్మిక నాయకులు రమణయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి

(మొదటి పేజీ తరువాయి)మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని ప్రజలకు సకాలంలో అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాలన్నారు. ఈ స్థాయి సంఘ సమావేశాల్లో శాసనమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ భూపతి చిరంజీవి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీధర్, హౌసింగ్ పిడి నాగరాజు, వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి, డి ఇ ఓ గంగా భవాని, సర్వ శిక్ష ఎపిడి ఉషారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైన్ లాక్ కెళ్ళిన దుండగులు

విశాలాంధ్ర- ఒలేటివారిపాలెం: ఈనెల 27వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో కందుకూరు నుండి బడే బడే వారి పాలెం వెళ్ళు మార్గంలో హెరిటేజ్ పాల కేంద్రం వద్దకు బడే వారి పాలెం గ్రామానికి చెందినముప్వా మాల్యాద్రి అను వ్యక్తి తన భార్యను టీవీఎస్ మోటార్ సైకిల్ పై వెక్కించుకొని వెళ్తుండగావెనక నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు మోటార్ బైక్ పై వచ్చి తన భార్య మెడలో ఉన్న చైన్ ను లాకెళ్లినట్టు వివి పాలెం పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు.

విద్య,వైద్య రంగాలను పటిష్ట పరచాలి

స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్స్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన విద్య, వైద్యరంగాలకు సంబంధించినస్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత చంద్ర శేఖర్ రెడ్డి హాజరై. విద్య వైద్య రంగాలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా విద్యాశాఖలో ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడంపై డీఈఓ తోచర్చించారు షో కాజ్ నోటీసులు విషయంలో ఉపాధ్యాయులను ఎలాంటిఇబ్బందులకు గురిచేయ కుండావివరణతోసరిపెట్టాలనిసూచించారుఅలాగే వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడిజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నెల్లూరు జిల్లారాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలవడంపై వైద్య శాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రీ ప్రైమరీలో స్కూల్స్ లో మెర్జ్ అయిన అంగన్వాడి సెంటర్ లలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలనికోరారు.

దామవరం ఎయిర్ పోర్టు నిర్మాణం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: దామవరంలో ఎయిర్ పోర్టు నిర్మాణం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. మంగళవారం సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఛలో దామవరం" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర లతో కలిసి వందలాది సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దామవరం విమానాశ్రయ భూముల్లో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణాను, ఆయా గుంతలను చూపుతూ మీడియా కు వివరించారు. "సైకో సీఎం డౌన్ డౌన్", "విమానాశ్రయ భూముల్లో జరిగిన అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై విచారణ చేపట్టాలి","చేతకాని సీఎం దిగిపోవాలి" అంటూ నినాదాలు చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించిన పైలాన్ కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ వై.సి.పి నాయకులు చేస్తున్న గ్రావెల్ దోపిడీని ఖండిస్తున్నామని, ఎయిర్ పోర్టు భూముల్లోనే ఇంతటి అవినీతికి పాల్పడ్డ వైసిపి నాయకుల్ని ఏమనాలో అర్థం కావడం లేదని వాపోయారు. ఏది ఏమైనా 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేది ఖాయమని, విమానాశ్రయాన్ని మేమే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, గుత్తికొండ కిషోర్ బాబు, కాకి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో పూలేకు నివాళులు

విశాలాంధ్ర - కావలి: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని జనసేన పార్టీ, కాపు సంక్షేమ సేన (కేఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పూలే సామాజిక కార్యకర్త, తత్వవేత్త, సంఘసంస్కర్త అని కొనియాడారు. అనేక పాఠశాలలు ఏర్పాటుచేసి, ఎంతోమందికి బడుగు బలహీన వర్గాలకు విద్యాభ్యాసం చేసి ఎంతో మందిని విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యక్తి అని తెలిపారు. కావలి కే.ఎస్.ఎస్. అధ్యక్షులు సాదు శ్రీధర్ మాట్లాడుతూ పూలే భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి దేశ తొలి ఉపాధ్యాయులుగా చేసిన ఘనత పూలేదని అన్నారు. కెఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు పెద్దలు తోట శేషయ్య, పసుపులేటి చెంచయ్య, కెఎస్ఎస్ ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, జనసైనికులు ఎ.సుబ్బారావు, బచ్చు ప్రసాదరావు ,కావలి రూరల్ నాయకులు లక్ష్మణ్, కె ఎస్ ఎస్ కావలి మహిళా అధ్యక్షురాలు కే లక్ష్మి ,వై లక్ష్మి, కెఎస్ఎస్ కావలి ఉపాధ్యక్షులు కిష్టయ్య, జనసేన నాయకులు, సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై మంగళవారం మండల ఉన్నతాధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మనుబోలులోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా ఆడుదాం ఆంధ్ర లో పాల్గొనే విద్యార్థుల పేర్లను నమోదు చేసుకోవాలని అందుకు కావాల్సిన ఆధార్ కార్డులు వివరాల తో సమర్పించాలని పేర్కొన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సదస్సు లో ఇన్చార్జఎంపీడీవో ప్రసాద్ ఏ. ఓ, ప్రిన్సిపల్ ,శేషాద్రి వాసు లు పి డి ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజుకు పేదలకు వస్త్ర దానం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సురేష్ రెడ్డి తనయుడు సన్నారెడ్డి మోహన్ కిషోర్ తన పుట్టినరోజు సందర్భంగా మండలం లోని మహదేవపురం గ్రామ యానాది సంఘంలోని గిరిజనులకు అన్నదానం వస్త్ర దానం కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కాలంలో ఇబ్బంది పడుతున్న ఎంతోమందికి ఆహారాన్ని, నిత్యవసర సరుకులను అందించటం జరిగిందని, తన బాటలోనే నడుస్తూ సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. యానాది సంఘం లోని 40 కుటుంబాలలోనీ 150 మందికి అన్న, వస్త్రధానాలు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, అధీకృత అధికారి Email Id: authorised.officer@muthoot.com, సంప్రదించు వ్యక్తి - ఓంకారేష్ జి - 9902067892

బహిరంగ నోటీసు - ఆస్తి యొక్క వేలం కమ్ విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల యొక్క విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని అధికారాలను ఉపయోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'కంపెనీ'గా చదుకొనునది) యొక్క అధీకృత అధికారి ఈ కింద పేర్కొన్న కస్టమర్ల (ఇకమీదట 'రుణగ్రహీతలు'గా చదుకొనువారు) కు మంజూరు చేసిన హౌసింగ్ రుణ సౌకర్యాలకు సంబంధించి హామీగా పెట్టిన ఈ కింద పేర్కొన్న ఆస్తులను (ఇకమీదట హామీగా పెట్టిన ఆస్తులుగా చదివేది) స్వాధీనం చేసుకోవడమైనది మరియు ఈ కింద పేర్కొన్నట్లుగా రుణగ్రహీతల నుంచి మీరిన బకాయిల చివరి చెల్లింపు జరిగేవరకు భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై ఖర్చులతో రావల్సిన మొత్తం బకాయిలకు సంబంధించి ప్రజల నుంచి సీలు వేసిన టెండర్లను ఆహ్వానించడం ద్వారా "ఎచ్చట ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదిక/షరతులపై హామీగా పెట్టిన ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

వ. నం.	రుణగ్రహీత/లు పేరు & రుణఖాతా సంఖ్య	స్వాధీన టైప్& తేదీ	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	రిజర్వు ధర (రూ.)	ఇఎండి ధర (రూ.)
1.	రుణఖాతా సంఖ్య : 11206121811 & 11206124039 1. బొడుగు శ్రీనివాసులు, 2. బొడుగు కోటేశ్వరి 3. బొడుగు వెంకటరత్నం	లాంఛనప్రాయ స్వాధీనత 26-జులై-2023	28-నవంబరు-2023 నాటికి రూ.4,75,987.65/- & రూ.5,40,384.25/-	రూ. 10,00,000/-	రూ. 1,00,000/-

ఆస్తి వివరాలు: ఆంధ్రప్రదేశ్-524137, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం ఎస్ఆర్ఓ పరిధులు కోవూరు మండలం, పాతూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కామాక్షమ్మ కాలనీ నందు సర్వే నం.251/5, అసెస్‌మెంట్ నం.730లో ఇల్లు మరియు స్థలం. 576 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశం కలిగిన ఆర్‌సీసీ పైకప్పు భవనంతో పాటు 18 అంకణములు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగియున్న ఆస్తి మొత్తంగా. **భూమి హద్దులు:** తూర్పు: అన్నాబత్తిన రమణయ్య ఇల్లు, దక్షిణం:చిట్టంశెట్టి మునిరత్నం ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు

తనిఖీ తేదీ తేదీ & సమయం: 14-డిసెంబరు-2023 & 15-డిసెంబరు-2023 ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు
వేలం తేదీ: 03-జనవరి-2024 ఉ.10.00 నుంచి మ.03.00 & బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 02-జనవరి-2024
విక్రయం జరుగు ప్రదేశం: శ్రీ నివాస్, డి.నం. **57-2-15**, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-**520010**

ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆస్తులను తనిఖీ చేయవచ్చు. **బహిరంగ వేలం యొక్క నిబంధనలు&షరతులు:-** 1)విక్రయం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాలకు ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) ఆస్తి ఏదైనా ఉన్నట్లయితే సదరు రుణ భారాలు సహా "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా" షరతులతో విక్రయించబడును. 3) వేలంలో ఉన్న ఆస్తులను పైన పేర్కొన్న నిర్దిష్ట తేదీ &సమయంలో తనిఖీ చేయవచ్చు. ఆస్తుల తనిఖీ లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, దయచేసి పైన పేర్కొన్న సంప్రదింపు నంబర్లలో సంబంధిత స్థానాల్లోని అధీకృత అధికారులను సంప్రదించండి. ఆసక్తిగల కొనుగోలుదారులు పై ఆస్తి కోసం రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండీ)కి గాను "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"కు పేరిట ముంబయిలో చెల్లుబాటయ్యే డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సీల్డ్ కవర్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు. 4) ఉద్దేశిత బిడ్డర్ ఆఫర్ డాక్యుమెంట్‌లతో పాటు ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డ్ కాపీని మరియు బిడ్డర్ గుర్తింపు రుజువు మరియు పాస్‌పోర్ట్ కాపీ, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస రుజువు మొదలైనవాటిని కూడా జత చేయాలి. 5) ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించడం జరగదు. 6) వేలంలో పాల్గొనే బిడ్డర్లు నిర్ణయించిన రిజర్వు ధరకు అదనంగా తమ ఆఫర్‌ను రూ.10000/- గుణిజాలలో పెంచుకునేందుకు అనుమతించబడతారు. 7) పేర్కొన్న ఆస్తులకు సంబంధించి అన్ని బకాయిలు మరియు అవుట్‌గోయింగ్‌లు అనగా., మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏవైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏవైనా ఇతర బకాయిలు విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు భరించవలెను. 8) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాతి పనిదినాలలోపు (ఇప్పటికే చెల్లించిన 10% ఇఎండీ మొత్తం సర్దుబాటు చేసిన తర్వాత) తుది బిడ్ మొత్తంలో 25% చెల్లించవలసి ఉంటుంది. విఫలమైన యెడల ధరావత్తు సొమ్ము డిపాజిట్ కోల్పోవల్సి ఉంటుంది. 9) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. 10) అధీకృత అధికారి తన అభీష్టానుసారం ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నోటీసు యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి తన హక్కును కలిగి ఉంటారు. 11) ఒకవేళ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ వెచ్చించిన ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను పైన పేర్కొన్న వేలం తేదీకి చెల్లించినట్లయితే ఆస్తి విక్రయించబడదు మరియు ఎం/ఎస్. ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌పై ఎటువంటి బాధ్యత / దావా లేకుండా ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు వారికి తిరిగి ఇవ్వబడతాయి. 12) హామీగా పెట్టిన ఆస్తిని విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది. 13) ఏ కారణం చేతనైనా పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం వేలం జరగనట్లయితే సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం జరిపించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చునని గమనించవలసిందిగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఈ నోటీసు తేదీ నుండి పైన పేర్కొన్న రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తం బకాయిలను పూర్తి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ **సర్ఫేసీ చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6)&9 కింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారుకి చట్టబద్ధ 15 రోజుల నోటీసు జారీ చేయడమైనది.** లేని పక్షంలో పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తి విక్రయించబడుతుంది. 15 రోజుల వ్యవధిలో ఆస్తి నుండి చార్జి చేయబడని వారి సామాన్లు/వస్తువులను తొలగించవలసిందిగా రుణగ్రహీతలను అభ్యర్థించమైనది. లేకుంటే అది పూర్తిగా వారి బాధ్యత మరియు ఖర్చుపై ఆస్తి నుండి తొలగించబడును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,
తేదీ: 29-నవంబరు-2023

సం/- అధీకృత అధికారి,
ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

800 ఎకరాలకు సంబంధించిన రికార్డులు మాయం-విజయమ్మ

విశాలాంధ్ర-రాపూరు:బొజ్జనపల్లి పంచాయతీలోని రావిగుంటపల్లిలో 800 ఎకరాల సంబంధించిన రికార్డులు రాపూరు తాహసిల్దార్ కార్యాలయములోమాయ మయ్యాయని రాష్ట్ర మహిళా శక్తి అధ్యక్షురాలు తాటిబోయిన విజయమ్మ అధికారులపై ఫైర్ అయ్యారు. రీసర్వేకి వచ్చిన సర్వేయర్‌తో స్థానికులకు భూమి లేకుండా బయట వారికి భూమి ఎలా వచ్చిందని రీసర్వే కి వచ్చిన అధికారులతో విజయమ్మ మాట్లాడారు. ప్రభుత్వ భూము బయట నుంచి వచ్చిన బడా నాయకులు వందల వందల ఎకరాలు ఆక్ర మించి, అధికారులకు లంచాలు ఇచ్చి దొంగ పట్టాలు సృష్టిస్తున్నారని ఆమె మండిపడ్డారు. 800 ఎకరాలకు సంబంధించిన రికార్డే లేనప్పుడు రీ సర్వే ఎలా చేస్తారని ఆమె అధికారులపై మండిపడ్డారు. ఈ పట్టాలు ఏ సంవత్సరం ఇచ్చారని ఎమ్మార్వోని అడుగుతుంటే ఆరు నెలలకు ఒకసారి ఎమ్మార్వోలు మారుతున్నారే గాని సమాధానం మాత్రం చెప్పడం లేదని ఆమె మండిపడ్డారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రావిగుంటపల్లి భూములను కాపాడాలని ఆమె కోరారు.

దుకాణాల వద్ద తడి, పొడి చెత్త బుట్టలు తప్పనిసరి: కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :దుకాణాల వద్ద తడి పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. మంగళవారం ఉదయం మద్రాస్ బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, గాంధీ బొమ్మ, చిన్న బజార్ ఫ్రూట్స్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానికంగా ఉన్న పండ్ల దుకాణాల నిర్వహకులతో మాట్లాడుతూ వ్యర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని, ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :జనసేన నాయకులు గుణుకుల కిషోర్ పై పోలీసులు పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనూక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న భాను చందర్ ను, అకారణంగా తొలగించడం సరికాదని విద్యుత్ భవన్ ను గిరిజన సంఘ నాయకులు ముట్టడించారని తెలిపారు. వెంటనే భానుచందర్ ను విధుల్లోకి తీసుకోవాలని గిరిజన సంఘ నాయకులు డిమాండ్ చేశారని తెలిపారు. ఆ ముట్టడి కార్యక్రమానికి కిషోర్ మద్దతు తెలిపారని తెలిపారు. ఈ నేపథ్యంలో భాను చందర్ కు తమ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సర్వేపల్లి నియోజికవర్గ ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ సంఘీభావం తెలిపేందుకు వెళ్లారని తెలిపారు. దాంతో పోలీసులు వీరిపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెంటనే వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి కోరారు.

యువత ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - కావలి: ప్రతి యువకుడు ప్రజా సమస్యలపై, అవినీతి, అక్రమాలపై ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని, యువత రాజకీయాల్లోకి రావాలని జనసేన నాయకుడు సిద్దు మంగళవారం తెలిపారు. కళాశాలలో యువతకు గంజాయి సరఫరా అవుతున్నది అని అందరికీ తెలిసిందే అని, ఏ చిన్న సంఘటన జరిగినా కళాశాల యాజమాన్యాలు వారి కళాశాలలకు చెడ్డ పేరు వస్తుందని జరిగిన సంఘటన లను తొక్కి పెడుతున్నారన్నారు. ఇక ర్యాగింగ్ హద్దులు మీరుతుందన్నారు. బయట వ్యక్తులు విద్యార్థులను ప్రభావితం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా పోలీసు యంత్రాంగం ప్రతిపక్షాలు చేసే ప్రజా పోరాటాలను నిలువరించేందుకే కాకుండా క్రికెట్ బెట్టింగ్, గంజాయి, మత్తు పదార్థాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన, చైతన్య కార్యక్రమాలు ఎంత అవసరమో వీటి మూలాలు నివారించాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉందని సిద్దు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, పుల్లయ్య, నాయబ్, ప్రవీణ్, సాయి, ఈశ్వర్, హరి, జాషువా, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వనాథ స్వామికి ప్రత్యేక అలంకారం

విశాలాంధ్ర- మనుబోలు:మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేటు వద్ద వెలసిన విశ్వనాథ స్వామి వారికి రెండో సోమవారం సందర్భంగా ఉజ్జయిని మహంకాళేశ్వరుడు అలంకరణ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా షౌకత్ ,కవితమ్మ వ్యవహరించారు.

బటన్ నొక్కి ఈ ప్రభుత్వాన్ని సాగనంపటానికి రైతులు సిద్ధం

విశాలాంధ్ర - కావలి: రైతాంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వంచించారని, బటన్ నొక్కి ఈ ప్రభుత్వాన్ని సాగనంపటానికి రైతులు సిద్ధంగా ఉన్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళి కృష్ణ నాయుడు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా కరువుతో రైతాంగం పంటలు వేసుకోలేక, వేసుకున్న పంటలు కాపాడుకోలేక దిక్కు తోచని స్థితిలో రైతాంగం ఉన్నదన్నారు. సీఎం, మంత్రి గోవర్ధన్ రెడ్డి గాని, కనీసం కరువు పై చర్చించిన, సమీక్షించిన పాపాన పోలేదన్నారు. వీరి చేతగానితనమును నిరసిస్తూ నేడు గుంటూరు వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయం నందు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్ళనీయకుండా బిజెపి కిసాన్ మోర్చా నాయకులకు పోలీసులు గృహనిర్బంధం నోటీసులు ఇవ్వడం జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు.

మహిళాభివృద్ధికి అదాని కృష్ణపట్నం పోర్ట్ సహకారం

విశాలాంధ్ర-ముత్తుకూరు: అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందం, మహిళా సంఘాలు, జీవనోపాధి సంఘాలు, అదానీ ఫౌండేషన్ సిబ్బంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మహిళా గ్రూపు యూనిట్ల సభ్యులందరూ తమ ఉత్పత్తులు, మార్కెటింగ్, జీవనోపాధి వివరాల గురించి మాటాడారు. హెర్బల్ హ్యాండ్ వాష్ లిక్విడ్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, శానిటరీ ప్యాడ్స్, క్యాటరింగ్ ఫుడ్ సర్వీసెస్, ఊరగాయల తయారీ, జనపనార సంచుల తయారీ మొదలైనవి, అరాజ్యా వారియర్స్ ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన, యోగా సెషన్‌లు, వైద్య చికిత్స, రెఫరల్ హెల్త్ ట్రీట్‌మెంట్ మొదలైనవాటిని పంచుకున్నారు, యుఎల్ ఐ సిఅధ్యాపకులు పిల్లల విద్య పురోగతి, తల్లిదండ్రులు, సమాజ ప్రమేయం, బాధ్యతలు తీసుకోవడం, తల్లిదండ్రుల సమావేశాలు మొదలైన వాటిని పంచుకున్నారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జి జె రావు, ఏ కె పి ఎల్ అన్ని మహిళా గ్రూపులు, జీవనోపాధి గ్రూప్ సభ్యులు వారి సహకారం మరియు అదానీ ఫౌండేషన్ ప్రమేయాన్ని అభినందించారు. మెటీరియల్ హ్యాండ్‌వాష్ లిక్విడ్, ఫ్లోర్ క్లీనర్, ఫుడ్ క్యాటరింగ్ మొదలైనవాటిని అందించడానికి మహిళా సమూహాలను ప్రోత్సహించారు. మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేసేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టేందుకు స్మార్ట్ విలేజ్‌లను రూపొందించాలని ఏకేపీఎల్ సీఓఓ సంజయ్ కోథా మహిళలకు సూచించారు. వేణు గోపాల్, కార్పోరేట్ వ్యవహారాల అధిపతి, మహిళలు వారి ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాలు, జీవనోపాధి సమూహాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్, అదానీ ఫౌండేషన్ కమ్యూనిటీ మహిళలకు మద్దతు,ప్రోత్సాహం, వారి జీవనోపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేస్తాయి. ఈ కార్యక్రమంలో రావు, సంజయ్ కోతా, వేణు గోపాల్, హెడ్, గణేష్ శర్మ, హెడ్ హెచ్ఆర్. సమాజ పాల్గొన్నారు.

మహిళల్లో విద్యను ప్రోత్సహించిన వ్యక్తి జ్యోతిరావుపూలే...

మర్రిపాడు-విశాలాంధ్ర:మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం శాసనసభ్యులు మేకపాటి.విక్రమ్ రెడ్డి ఆదేశాలతో వైసీపీ సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనువాసులు నాయుడు ఆధ్వర్యంలో, మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్,శ్రీను,పద్మారావు, సచివాలయం కన్వీనర్లు నరసింహులు,నరసమ్మ,వాలంటీర్లు సురేష్,మండల సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు,గృహసారథులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

పూలేకు కాంగ్రెస్ నేతల నివాళి

13

విశాలాంధ్ర నెల్లూరు సిటీ : నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సామాజిక తత్వ వేత్త, ఉద్యమకారుడు, జ్యోతిరావు గోవిందరావు ఫులే వర్ధంతి సందర్బంగా నెల్లూరు మినీ బైపాస్ పూలే విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ సభ్యులు, డీసీసీ ఉపాధ్యకులు తలారి బాల సుధాకర్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు హుస్సేన్ బాషా, అమరా మోహన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణేష్ బాబు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ తలారి మురళి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు,సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘానికి సేవకుడన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించిన కోటపాటి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి జనార్దన్ రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళలు విద్యకు కృషి చేశారన్నారు. పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారన్నారు. మహాత్మా పూలే భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళావిద్యకు మార్గదర్శకులు అన్నారు.అతను మహిళలకు, వెనకబడిన కులాల ప్రజలకు విద్యను అందించేందుకు కృషి చేశారని అన్నారు.వివక్షత విడనాడి భవిష్యత్ తరాలకు సమసమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా పూలే చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు.

అయ్యప్ప ఆలయంలో కొనసాగుతున్న అన్నదాన వితరణ

విశాలాంధ్ర - రాపూరు :మహావిష్ణువు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 14 వతేదినుండి కార్తిక మాసం మొదలైనప్పటి నుండి 41 రోజులు దీక్షబూనిన స్వాములకు ఉభయదాతల దాతృత్వంతో మధ్యాహ్నం అన్నదానం, రా త్రి బిక్షదానం నిర్వహిస్తున్నారు.15 వరోజు మంగళవారం అన్న దాన ఉభయదాతలుగా దేవస్థాన కమిటి నిర్వహించింది. రాత్రి బిక్ష దానం ఉభయదాతలుగా పాలవల్లి (కీర్తి శేషులు) బాలకృ ష్ణయ్య సత్యమ్మ కుమారుడు రఘు కుమార్-ప్రమీలా కుటుం బ సభ్యులు నిర్వహించారు.

సంక్షేమ ఫలాలు నేరుగా ప్రతి ఇంటికి జగన్ కే సాధ్యం

విశాలాంధ్ర - ఉలవపాడు : కరేడు - 2 గ్రామ సచివాలయం నందు వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా సచివాలయంలో 3.00 గం. లకు వెల్ఫేరు డిజిటల్ డిస్ప్లే ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం గ్రామ సచివాలయం పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో , ఎంపీపీ, యం.పి.టి.సిలు, సర్పంచ్, వైస్ సర్పంచ్, వార్డ్ సభ్యులు, కో- ఆప్షన్ సభ్యులు, వైస్ ఎంపీపీ లు, సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్స్, గృహ సారధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని వీరేపల్లి గ్రామ సచివాలయంలో వేములపాటి మాధవ అను వ్యక్తి అనారోగ్యంతో చనిపోయినందున వారి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా వర్తిస్తునందున మట్టి ఖర్చుల కింద 10,000 రూపాయలు స్థానిక సర్పంచి శ్రీమతి కాకర్లపూడి వెంకట సుధారాణి చేతుల మీదగా ఇవ్వటం జరిగినది .ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు శ్రీ నన్నం పోతురాజు పోతురాజు ,వీరేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు లకంరాజు శ్రీనివాసరాజు , సచివాలయ వెల్ఫేర్ అంజలి పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.వ్యవసాయ సలహా మండలి సభ్యులు అను మోలు లక్ష్మీ నరసింహ %శీ% వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి మండల జెసిఎస్ కన్వీనర్ అను మొలు వెంకటేశ్వర్లు వైసీపీ నాయకులు యాళ్ల శివకుమార్ రెడ్డి తదితరులు కొనియాడారు .

అంగన్ వాడీ భవనాలను బాధ్యతగా నిర్మించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రభుత్వం నాడు-నేడు పథకంలో భాగంగా అంగన్ వాడిలకు సొంత భవనాలను నిర్మించనుందని అయితే వాటిని కాంట్రాక్టర్లకు కాకుండా కమిటీల ద్వారా నిర్మించుకోవాల్సి ఉందని, బాధ్యతగా భవనాల నిర్మాణం చేపట్టాలని సమగ్ర శిక్షా అభియాన్ నోడల్ అధికారి కె మూర్తి అన్నారు. ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోని ఐదు మండలాల అంగన్వాడీ కేంద్రాలకు సుమారు పది భవనాలు మంజూరు కావడంతో వాటి నిర్మాణం కోసం అనుసరించాల్సిన విధి విధానాలపై మున్సిపల్ కార్యాలయం ఎంజీఆర్ సమావేశ మందిరంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు ఐసీడీఎస్ ఇన్ చార్జి సీడీపీఓ రత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, అనంతసాగరం, చేజర్ల, సంగం, ఏఎస్ పేట మండలాల అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు కె మూర్తి, టి నేతాజీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఒక్కో భవన నిర్మాణానికి రూ.13 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలో 959 అంగన్వాడీ కేంద్రాల

మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయన్నారు. మన అంగన్వాడీ, నాడు-నేడు పథకం ద్వారా నిర్మించబడే నూతన భవనాల నిర్మాణానికి అంగన్వాడీ సిబ్బంది. తల్లిదండ్రుల కమిటీ, విద్యా కమిటీ, స్థానిక గ్రామస్తుడు, తదితర ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకొని వారి ఆధ్వర్యంలో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రారంభించినప్పటి నుంచి అన్ని దశల్లోనూ జరుగుతున్న పనులను రికార్డుల్లో పక్కాగా నమోదు చేయాలన్నారు. ఈ మేరకు సర్వశిక్షా అభియాన్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు కేశవ నారాయణమ్మ, పద్మావతమి, రమాదేవి, ఏ శారద, సురేఖ, కస్తూరి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటకశాఖ సహకారంతో కృష్ణవేణి సంగీత నీరాజనానికి ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరులోని శ్రీ రంగనాథ స్వామి వారి దేవస్థానంలో చెన్నైకి చెందిన కే గాయత్రిగాత్ర కచేరిఎంతో వీనుల విందుగా సాగింది. ముందుగా దేవస్థానం ఈవో వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భౌళీ రాగంలోని శ్రీమన్నారాయణ అన్నమాచార్య కీర్తనతో కచేరి ప్రారంభమైంది. తదుపరి కుంతల వరాలి రాగంలో భోగీంద్రశాయినం అలాగే ప్రధాన అంశంగా సావేరి రాగంలో మురుగ మురుగన్ మొదలైన రచనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. వీరికి వైలెన్ పై దీపిక వెంకట్రామన్ మృదంగం కిషోర్ రమేష్ సహకారాన్ని అందించారు. కార్యక్రమాన్నిడాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని సంగీత పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి పాఠశాల అధ్యాపక బృందం, నోడల్ ఆఫీసర్ త్రిలోక్ చందర్ , టూరిజం ఆఫీసర్ సాయి కృష్ణ సంగీత నాటక అకాడమీ సభ్యులుఎంఎస్రావు పర్యవేక్షించారు.

విద్యతోనే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర -ముత్తుకూరు: విద్యతోనే సమాజాభివృద్ధి చెందుతుందని మహాత్మ జ్యోతిరావు పూలే ఆనాడు తెలిపారని బిసి సంక్షేమసంఘం జిల్లా నాయకులు నడవడి ముత్యం గౌడ్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 130వ వర్ధంతి మండల కేంద్రంలోని బీసీ భవనంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు యువకులు పాల్గొన్నారు. అలాగే ఈపూరులోని జ్యోతిరావు పూలే విగ్రహానికి స్థానిక సర్పంచ్ అనంతరాజు సాయి శశిధర్ సహకారంతోమాజీ సర్పంచ్ జనార్ధన్, స్థానిక బీసీ నాయకులు నెత్రంబాక నాగేశ్వరరావు, మురళీధర్‌లు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కొండమీద కొండూరు సంక్షేమం అభివృద్ధికి రూ.10 కోట్లు

విశాలాంధ్ర- అనుమ సముద్రం పేట: మండలంలోని కొండమీద కొండూరు సచివాలయం పరిధిలో జగనన్నే కావాలి, వై నాట్ 175 అనే కార్యక్రమాలు సర్పంచ్ సరస్వతమ్మ అధ్యక్షతన పంచా యతీ కార్యదర్శి భాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి కొండ మీద కొండూరు సచివాలయం పరిధిలో గత నాలుగున్నర సంవత్సరాలుగా 10 కోట్లకు పైగా నిధులు సంక్షేమానికి అభి వృద్ధికి ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, కుప్పురుపాడు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయుడు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రక్రీడల నమోదును వేగవంతం చేయండి- ఆర్డిఓ

విశాలాంధ్ర -బిట్రగుంట: ఆడుదాం ఆంధ్రకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కావలిఆర్డీవో శీనా నాయక్ మంగళవారం విశ్వనాథ రావుపేట, బోగోలు సచివాల యాలలో సిబ్బందికి ఆదేసాలు జారీచేశాడు. ఆడుదాంఆంధ్ర 5 రకముల క్రీడలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ మయ్యాయని రిజిస్ట్రేషన్ వేగవంతం చేయవలసిందిగా వాలం టీర్లను మండలవిద్యాశాఖ అధికారులను వ్యాయామ ఉపాధ్యా యులను కోరారు. ఈ కార్యక్రమంలోఆయన వెంటఎంపీడీవో వెంకట సుబ్బారావు, తాసిల్దార్ హేమంత్ కుమార్ స్థానిక ప్రజ ా్రపతినిధులు గండూరు శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శిభాషా సచివాలయ సిబ్బంది వున్నారు.

ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1వ తేది నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీహర్ష పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్‌లో మండల కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హర్ష మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. డిసెంబర్ 1వ తేదిన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కన్వీనర్ ఖాదర్ బాష, కో కన్వీనర్ చక్రి, కమిటి సభ్యులు కార్తీక్ మనోజ్, శ్రీను, రాజశేఖర్, జహిద్ బాష పాల్గొన్నారు.

అనీల్..నీ రౌడీజానికి, దౌర్జన్యానికి ఎవ్వరూ భయపడరు -టీడీపి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మావైనామీవైనా సరేమాజీ మంత్రి అనిల్‌పై తీవ్ర స్థాయిలో విరుచకపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరుసిటీ నియోజకవర్గంలోఇంటింటికెళ్లి ఓటరు వెరిఫికేషన్ చేస్తోన్న టీడీపీ నాయకులపై వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. ఇందుకు స్పందించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి నెల్లూరు నగరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాటాడారు. దాదాపు 12 వేల దొంగ ఓట్లను మా పార్టీ నాయకులు ఏరి వేయడం జరిగిందన్నారు.ఇంకా పదివేల దొంగ ఓట్లు వైసీపీ వాళ్లవి ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే ఏరి వేస్తామన్నారు. రాజకీయాల్లోహత్యలుఉండవనిఆత్మహత్యలే ఉంటాయన్నది అనిల్ గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ రోజు బీఎల్వో, మా పార్టీ నాయకులు ఓటరువెరిఫికేషన్కోసంవెళ్లారనివాళ్లు వోటీపీని అడగలేదన్నారు. అక్కడికి నీఆకురౌడీల్ని పంపించిఓటర్ లిస్ట్ పెరుక్కొనివోటీపీఅడిగారని అబద్ధాలు సృష్టించి దుర్భాషలాడివారిపై దౌర్జన్యం చేయిస్తావా.అంటూ ఎమ్మెల్యే అనిల్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటి వరకుబాబు షూరిటీ భవిష్యత్కు గ్యారెంటీ లక్షా40వేల వరకుచేశామని అయితే.వీళ్లు డబ్బులు కొట్టేసేందుకు ఇవన్నీ చేస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారని తెలిపారు.లక్షా40 వేల వోటీపీలు అడిగామనిఒక్కరివైనా డబ్బులు ఏమైనా పోయాయ అని కోటంరెడ్డి అనిల్‌ని ప్రశ్నించారు.నీ రౌడీయిజంతో భయ పెడితేఎన్ టీం వెళ్లిపోతుందని అనిల్ భ్రమలో ఉన్నాడనితెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సింహాలు అని గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చచ్చేందుకైనా మేము సిద్ధంగా ఉన్నామన్నారు. నీ లాంటి రౌడీలు గెలిచే ప్రశ్నే లేదన్నారు. ఒక్క దొంగ ఓటు కూడా ఉండవనీయని...అది మాదైనామీదైనా సరే అన్నారు. అనీల్ ఇప్పటికైనా రౌడీ యిజం మానుకోవాలని హెచ్చరించారు. ఎవరికి టీడీపీ భయపడదని. వైసీపీ నాయకులకు శ్రీనివాసులురెడ్డి సవాల్ విసిరారు. మా కార్యకర్త మీద ఒక్క కేసు పెడితేమీ మీద పది కేసులు పెడుతున్నాననారు. మా జోలికి అనవసరంగా వస్తేమీ అంతు చూస్తామంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ నగరాధ్యక్షులు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, 42,43వ క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ మోదీన్, మహిదార్ రెడ్డి,కువ్వరపు బాలాజీ అన్నంగి ప్రసాద్,కాలేష, ఖాలీల్,అలీ,మున్నా,గణేష్,రెహ్మాద్దీన్, కృష్ణ,రామలక్షమనుడ,48 వ డివిజన్ జాఫర్,చిచ్చ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందనకు రానున్న కలెక్టర్

విశాలాంధ్ర - ఉలవపాడు : బుధవారం మండల పరిధిలో నిరవహించనున్న జగన్నన్న కు చెబుదాం స్పందనకు నెల్లూరు జిల్లా కలెక్టర్,పలువురు అధికారులు పాల్గొంటారని ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశం ఉపయోగించు కోవాల్సిందిగా సూచించారు.

పూలే జీవితం ఆదర్శనీయం- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: భారత దేశంలో మహిళలకు సమాన హక్కులు సాధించడంతో పాటు అంటరానితనం, కుల వ్యవస్థల నిర్మూలనకు కృషి చేసి, ప్రజల హక్కుల కోసం పోరాడిన సామాజిక దార్శినికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ చదివి తెలుసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, ఇంజినీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, మేనేజర్ ఇనాయతుల్లా, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజం కోసం పాటుపడిన వ్యక్తి పూలే -ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మహాత్మ జ్యోతిరావు పూలేఆశయాలు, స్ఫూర్తి, మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగులు వేస్తుందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి ముఖ్య నాయకులు అధ్యక్షులు షేక్ రఫీ జనార్ధన స్వామి టెంపుల్ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, వైస్ చైర్మన్ వల్లూరు కోటేశ్వరరావు రహీం పాసం కొండయ్య కుమ్మర బ్రహ్మయ్య సూరం వేణుగోపాల్ రెడ్డి షేక్ మస్తాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పలెకు పోదాం కార్యక్రమం విజయవంతం: పరిటాల

విశాలాంధ్ర -ఓలేటివారి పాలెం: మండలంలోని నేకునాంపురం (అత్తంటివారి పాలెం) గ్రామ సచివాలయం - పరిధిలో"మా నమ్మకం నువ్వే జగనన్న" ,"ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సూచనతో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలవేసి వైఎస్ఆర్ సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. వలేటివారిపాలెం మండలం నేకునాంపురం సచివాలయంలో ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా "సంక్షేమ పథకం బోర్డు" ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక,వైసీపీ మండలఅధ్యక్షులు పరిటాల వీరాస్వామి మాటాడారు.పేదల పక్షాన నిలబడిన ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వాన్ని చెప్పుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి స్థానిక మండల నాయకులు సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, వాలంటీర్లు.తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో పూలే వర్ధంతి



విశాలాంధ్ర-ఆత్మకూరు : మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ మొలబంటి రాజశేఖర్, ఆండ్రా సుబ్బారెడ్డి, కలాం, బడే నరేంద్రరెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు ఉన్నారు.

అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్చండి- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులు అందరిని గుర్తించి, సంబంధిత ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, ఓటరు జాబితాలో చేర్పిం చాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఎన్నికల విభాగం సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల విభాగం అధికారులు, సూపర్వైజర్లు, ఎలక్షన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని డాక్టర్. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 9వ తేదీ వరకు సిటీ నియోజకవర్గ పరిధిలో అన్ని సచివాలయాలలో అర్హులైన ఓటర్ల నుంచి ఫారంలను సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.వో.లు దేవి కుమారి, నిర్మలానంద బాబా, శ్రీనివాసులు, దశయ్య,మాధవి, సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర -లింగసముద్రం: మండల పరిధిలోని పెంట్రాల గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మొదట సెంటర్లోని వైసిపి జెండా మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి ఎగరవేశారు. సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు సొసైటీ ప్రెసిడెంట్ గంగినేని మధు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరికుటి కృష్ణారెడ్డి, వైసిపి మండల యువజన అధ్యక్షులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గారపాటి మహేంద్ర, కేశంరెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, ఎర్ర రెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగోట్టు మల్లికార్జున, బత్తిన మధు, షేక్ హజరత్, చీమల శ్రీను, ఎడవల్లి దాసు, పల్లాల రామ్మూర్తి రెడ్డి, గుర్రం రామారావు, కనకం తిరుపతయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమాన్ని వివరించండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుని వెళ్లి ప్రచారం చేయాల్సిన బాధ్యత వాలంటరీ ల దేనని మండల సచివాలయాల గృహసారథుల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గండవరపు సుగుణలు కోరారు. మంగళ వారం మండలంలోని కృష్ణపట్నం గ్రామ సచివాలయ సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పట్టికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయ కులు రాగాల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ పోలయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డిడిఓ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావులేకుండా ప్రతి ఇంటికి లబ్ది

మర్రిపాడు-విశాలాంధ్ర: మండలకేంద్రమైన మర్రిపాడు సచివాలయం పరిధిలో వైసీపీ మాజీ కన్వీనర్ సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనువాసులు నాయుడు, భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల మాధవ రెడ్డి మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పరిమి.నాగమణి సచివాలయం కన్వీనర్లు నరసింహులు,నరసమ్మ, పద్మారావు,సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, గృహసారథులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాల చెరువు వద్ద భక్తులకు ప్రసాద వితరణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : కార్తీక పౌర్ణమి సందర్భంగా నెల్లూరు లోని స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్ వద్ద కార్తీక పౌర్ణమి మహాదీపోత్సవం సందర్భంగా భక్తులకు క్షీర ప్రసాద వితరణ నిర్వహించారు. నెల్లూరు నగర గ్రామ దేవత ఇరుకుల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, గణేష్ ఘాటు వద్ద నిర్వాహకులు మహాదీపోత్సవ కార్యక్రమానికి కన్నుల పండువగ నిర్వహించారు. దాతలు కోలూరు మధుసూదన్ గుడి సుబ్రహ్మణ్యం, దువ్వూరు శాతకర్ణ, వడియాల సునీల్ కుమార్, కంచి నరేంద్ర, జ్ఞానేంద్ర, మునికృష్ణ వ్యవహరించారు. వేలూరు దుష్యంత్, చిత్తాతూరు పెంచలవరప్రసాద్, పద్మావతి, దువ్వూరు నాగార్జున, ప్రసాద్‌చే 220 లీటర్ల వేడి పాలను భక్తులకు అందజేశారు.